# జనన మరణాలు

గింజ నుండి మొక్క
మొక్కనుండి చెట్టు
చెట్టు నుండి పూవు
పూవు నుండి పండు
పండు రాలి గింజ
మరణమెక్కడ?
జననమెక్కడ?
అద్భుతం కాదా జీవిత వలయం!

సైనికుడనై యుద్ధం లో
కాళ్ళు పోగొట్టుకుని
కంటి చూపు కరువైనా
వినికిడి మాయమైనా

శరీరం ముద్దు బారినా
జ్ఞాపకాలు మందగించినా
ఆలోచనలు అదృశ్యమైనా
ఇప్పటికీ బతికే వున్నా.

గుండె ఆగిపోయినా
కాయం కట్టె అయిపోయినా
నేను మాత్రం పైన విహరిస్తూ
నా శరీరాన్ని చూస్తున్నా.

ఎవరో ఒక యోగీశ్వరుడన్నట్లు
నేను కేవలం శరీరాన్నే కాదు
మరణం లేని ఓ అవిచ్చిన్న ఆత్మని

-- డా. సుదర్శన్ రాజ్, టొరన్‌టో, కెనడా